ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

అధికార భాష - తెలుగు - ఆంధ్రప్రదేశ్ అధికార భాషా చట్టం, 1966వ సంవత్సరపు 9వ చట్టంలోని 5(1)వ విభాగం అధికార భాషా సంఘం సభ్యుల నియామకం ఉత్తర్వులు జారీ.

యువజనాభ్యుదయ, పర్యాటక మరియు సాంస్కృతిక (సా. అ.భా) శాఖ

జి.ఓ.ఎం.ఎస్.నెం.2 తేది: 08.02.2023

పరిగణన పత్రము:

1. జి.ఓ.ఎమ్.ఎస్. నెం. 25, యువజనాభ్యుదయ, పర్యాటక మరియు సాంస్కృతిక (సా.అ.భా) శాఖ, తేది: 28.10.2022.
2. జి.ఓ.ఎమ్.ఎస్. నెం. 26, యువజనాభ్యుదయ, పర్యాటక మరియు సాంస్కృతిక (సా.అ.భా) శాఖ, తేది: 27.12.2022.
3. సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ, విజయవాడ, లేఖ.సంఖ్య. ఎ1/66/2023, తేది. 01.02.2023.

****

ఉత్తర్వు :

పై ఒకటవ పరిగణన పత్రం ప్రకారం రాష్ట్రంలో అధికార కార్యకలాపాల నిమిత్తం, అధికార భాష యైన తెలుగును పరిపాలనలో ఇతోధికంగా ఉపయోగించడానికి తగువిధంగా చర్యలు చేపట్టడానికి, పరిపాలనలో తెలుగు వాడుక ప్రగతి సమీక్షించి, ప్రభుత్వానికి తగు సూచనలు, సిఫార్సులు చేయుటకు 1966వ సంవత్సరపు 9వ ఆంధ్రప్రదేశ్ అధికార భాషా చట్టం 5(1)వ విభాగాన్ననుసరించి, ప్రభుత్వం అధికార భాషా సంఘానికి అధ్యక్షునిగా శ్రీ. పి. విజయ బాబు గారిని నియమించడమైనది.

2. పైన రెండవ పరిగణన పత్రం ప్రకారం డా.గాజులపల్లి రామచంద్రా రెడ్డి గారిని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం సభ్యునిగా నియమించడం జరిగింది.

3. పైన మూడవ పరిగణన పత్రం ప్రకారం, పై అంశాలను పరిగణన లోనికి తీసుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికార భాషా సంఘానికి ఈ దిగువ తెలిపిన మరియొక ముగ్గురు వ్యక్తులను సభ్యులుగా రెండు సంవత్సరములు కాల పరిమితితో నియమించాలని నిర్ణయించడమైనది.

1. డా . కత్తి వెంకటేశ్వర్లు గారు
2. డా . తవ్వ వెంకటయ్య గారు
3. డా డి . మస్తానమ్మ గారు

(ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీద జారీచేయడమైనది)

రజత్ భార్గవ

ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి

గౌరవ సభ్యులు :

డా . కత్తి వెంకటేశ్వర్లు గారు

డా . తవ్వ వెంకటయ్య గారు

డా డి . మస్తానమ్మ గారు, సంచాలకులు , భాషా సాంస్కృతిక శాఖ , విజయవాడ

వారి ద్వారా పంపించడమైనది

త్రిప్పిచూడుము

ప్రతులు :-

అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ అధికార భాషా సంఘము,
డా.గాజులపల్లి రామచంద్రా రెడ్డి గారు, సభ్యులు.
సంచాలకులు , భాషా సాంస్కృతిక శాఖ , విజయవాడ.
అన్ని సచివాలయ శాఖలకు / అందరు శాఖాధిపతులు / అందరి జిల్లా కలెక్టర్లకు
కమీషనర్ , ముద్రణ , స్టేషనరీ , మరియు సామాగ్రి కొనుగోలుశాఖ , విజయవాడ
(ఈ ఉత్తర్వులు ఆంధ్ర ప్రదేశ్ గజెట్ లో వెంటనే ప్రచురించు నిమిత్తం)
పే అండ్ అకౌంట్స్ అధికారి ,విజయవాడ / ఉప పే అండ్ అకౌంట్స్ అధికారి, సచివాలయ శాఖ
కమీషనర్, సమాచారా పౌర సంబంధాల శాఖ , విజయవాడ (పత్రిక ప్రచురణ గురించి)
కార్యదర్శి , అధికార భాషా సంఘం , సచివాలయం / అధికార భాష తనిఖీ అధికారులకు
అకౌంటెంట్ జనరల్ , విజయవాడ, ఆ.ప్ర

నకలు :-

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారి ఆంతరంగిక కార్యదర్శి గారికి ,
అందరి మంత్రుల కార్యాలయాలకు,
ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గారికి, యువజన అభ్యుదయం, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ
ముఖ్యమంత్రి గారి కార్యదర్శి గారికి, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం.
ఆర్థిక -ప్రణాళిక (ఆర్థిక - ఖర్చులు) శాఖ సచివాలయం ,
భారత ప్రభుత్వ (అధికార భాష) శాఖలకు,
స్టాక్ ఫైల్

// ఉత్తర్వుల మేరకు :: జారీచేయడమైనది //

పి శుకబ్రహ్మ
విభాగాధికారి